మాట్లాడుతున్న సీఐ కృష్ణంరాజు

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

యాచారం, డిసెంబర్7: గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ సీఐ కృష్ణంరాజు సూచించారు. మండలంలోని నానక్‌నగర్ గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సైబర్ నేరాలు, దొంగతనాలు, సీసీ కెమెరాలు, అక్రమ రవాణా, డ్రగ్స్, మాదక ద్రవ్యాల పట్ల ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణంరాజు మాట్లాడుతూ..నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయన్నారు. ముఖ్యంగా వ్యాపార సంస్థలు, దుకాణాలు, కార్యాలయాల యజమానులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్రమ రవాణా చేస్తే నేరమన్నారు. డ్రగ్స్, మదకద్రవ్యాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎలాంటి ఓటీపీలను ఇతరులతో షేర్ చేయకూడదని ఆయన తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేదిస్తే మహిళలు, బాలికలు షీటీమ్స్‌ను ఆశ్రయించాలని కోరారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తేజందర్రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నాగమణిది
కుల దురహంకార హత్యే..?

నాగమణి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాచారం, డిసెంబర్7: రాయపోల్‌లో ఇటీవల హత్యకు గురైన కానిస్టేబుల్ నాగమణి హత్య కుల దురహంకారమేనని జైభీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మరాటి వివేక్ అన్నారు. మండలంలోని నందివనపర్తి గ్రామంలో కానిస్టేబుల్ నాగమణి హత్యను ఖండిస్తూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైభీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వివేక్ మాట్లాడుతూ.. ఆధునిక యుగంలోనూ పరువు హత్యలు కొనసాగడం దారుణమన్నారు. ఎస్సీ కులానికి చెందిన శ్రీకాంత్‌ను నాగమణి వివాహం చేసుకోవడంతోనే ఆమె తమ్ముడు పరమేశ్ నరికి చంపినట్లు తెలిపారు. కుల వివక్షతతో అక్క ప్రాణాలు తీయడం దుర్మార్గమైన చర్య అన్నారు. దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు నరేందర్, ప్రశాంత్, నరసింహ, బుగ్గరాములు, భూపతి భరత్, సువర్ణ, బుగ్గమ్మ, ఉమాదేవి, లక్ష్మమ్మ, భవాణి పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా నాయకుడు యాదయ్య

మంచాల, డిసెంబర్ 7: ఈనెల 28, 29 తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను ఇబ్రహీంపట్నంలో జరుగుతున్నందున వాటిని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. శనివారం మంచాల మండల కేంద్రంలోని కృష్ణమూర్తి భవనంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా మహాసభలను విజయవంతం చేయడం కోసం గ్రామాల్లో ఉన్న ప్రతి సీపీఎం కార్యకర్త ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, జగన్, రాజు, స్వామి, బుగ్గరాములు, యాదయ్య, గోపాల్, బుచ్చయ్య, జంగయ్య, లెలిన్ పాల్గొన్నారు.

హామీల అమలుపై పోరాటం చేస్తాం

కార్యక్రమానికి తరలివెళ్తున్న బీజేపీ నేతలు

షాబాద్, డిసెంబర్ 7: అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాల మీద బీజేపీ నిర్వహిస్తున్న ఛలో సరూర్‌నగర్ బహిరంగ సభకు శనివారం షాబాద్ మండలం నుంచి బీజేపీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ...ఎన్నికల్లో అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. హామీలన్నీ అమలు చేసేదాకా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీశ్‌రెడ్డి, మహేందర్, రాజీవ్‌రెడ్డి, కృష్ణచారి, విఠలయ్య, రవిచారి, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

చేవెళ్ల రూరల్ : స్వయం పరిపాలనా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

యాచారం: స్వయం పరిపాలన కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో విద్యార్థులు

యాచారం, డిసెంబర్7: మండలంలోని నందివనపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయ పాత్రను పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవీఆర్ శాస్త్రి మాట్లాడుతూ.. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలంటే పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, వెంకట్ రెడ్డి, పద్మశ్రీ, అరుణ, శ్రీలత, పద్మలత, సుధారాణి, లక్ష్మణ్ తదితరులున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

చేవెళ్ల రూరల్ : మండల పరిధి తంగడిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ జీవితంలో మర్చిపోలేని రోజని, చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్ఎం గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 7 : పట్టణంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణలను పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆధునిక హంగులతో తరగతి గదులు, మౌలిక వసతులతో కళాశాల భవన నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కళాశాల భవన నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబాఖాన్, నాయకులు రఘు, కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజేశ్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ మాజీ చైర్మన్
కొప్పుల మనోహర్‌రెడ్డి మృతి

మనోహర్‌రెడ్డి (ఫైల్)

పరిగి, డిసెంబర్ 7 : పరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ కొప్పుల మనోహర్‌రెడ్డి శనివారం రాత్రి మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం రాత్రి చనిపోయాడు. ఆయన పరిగి గ్రామపంచాయతీ వార్డుసభ్యుడిగా, కూరవాగు ఆయకట్టుదారుల సంఘం చైర్మన్‌గా సైతం పనిచేశారు. మనోహర్‌రెడ్డి అంత్యక్రియలు ఆదివారం పరిగిలో జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

గ్రంథాలయ భవనం ప్రారంభం

షాబాద్‌లో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

షాబాద్, డిసెంబర్ 7: షాబాద్ మండల కేంద్రంలో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని నాయకులు ప్రారంభించారు. శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ జిల్లా సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి

చేవెళ్లటౌన్ : చేవెళ్ల నియోజకవర్గంలో గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో కోటి 80లక్షలతో నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆగిరెడ్డి, రామచంద్రయ్యగౌడ్, ప్రభాకర్, జహంగీర్, డైరెక్టర్లు జనార్దన్, నరేందర్, సత్యం, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పాండూయాదవ్, శ్రీనివాస్ ఉన్నారు.

రేపటినుంచి విగ్రహ ప్రతిష్ఠాపన
మహోత్సవం

మాడ్గుల, డిసెంబర్7: మండలంలోని సుద్దపల్లి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి, గణపతి, జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవం డిసెంబర్ 9 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్లు సుద్దపల్లి దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో
అంతరాయం

కొత్తూరు, డిసెంబర్ 7: తిమ్మాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ట్రీ కట్టింగ్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఉంటుందని కొత్తూరు ఏఈ రమేశ్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తూరు, నాట్కో, పెంజర్ల ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

10 నుంచి ఆటల పోటీలు

కొత్తూరు, డిసెంబర్ 7: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 10 నుంచి 12 వరకు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, యోగా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కొత్తూరు మున్సిపాలిటీలో వార్డుల వారీగా, మండలంలో గ్రామాల వారీగా క్రీడా కారులు తమ టీంల వారీగా పాల్గొనాలని కోరారు. క్రీడలో పాల్గొనాలనుకునేవారు జడ్పీహెచ్ఎస్ ఇన్ముల్‌నర్వ పీడీ శ్రీశైలం 9704941074లో సంప్రదించాలన్నారు. అలాగే జడ్పీహెచ్ఎస్ పెంజర్ల పీడీ మోనాలిసా 6305248491, అలాగే జడ్పీహెచ్ఎస్ కొత్తూరు పీడీ జి.నవనీత 9963081675లో సంప్రదించాలన్నారు. ఈ క్రీడా పోటీలు కొత్తూరు మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో జరుగుతాయని పేర్కొన్నారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కెరీర్ గైడెన్స్ శిక్షకుడు మహేశ్ కుమార్

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 7 : విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధి దేవునిఎర్రవల్లి, మల్కాపూర్ జడ్పీహెచ్ఎస్‌లలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే విధంగా ముందుకు సాగాలని, సమాజం గురించి అవగాహన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, శ్రీలత, వెల్‌స్పన్ ఫౌండేషన్ మేనేజర్ భద్రయ్య, కెరీర్ గైడెన్స్ శిక్షకులు మహేశ్ కుమార్, వెల్‌స్పన్ ఫౌండేషన్ బీసీఐ మేనేజర్ పవన్‌కుమార్, రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

షాబాద్, డిసెంబర్ 7: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీస్ కార్యాలయంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ... ఏడాది గడిచినా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సుధీర్ఘ కాలంగా విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్నామని, చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. తమ సమస్యలు పరిష్కారం కోసం ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ నెల 10వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నామని, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఐఎస్ నాగమణి, సీఆర్పీలు లింగం, దుర్గయ్య, అనిబిసెంట్, కంప్యూటర్ ఆపరేటర్ సతీశ్, ఐఆర్‌పీ గోవర్ధన్, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

విద్యార్థులకు స్టడీమెటీరియల్స్ అందజేస్తున్న ఎయిర్‌పోర్టు అథారిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 7 : మండల పరిధిలోని ఎలిమినేడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నోట్‌బుక్స్‌తో పాటు ఐదో తరగతి గురుకుల ప్రవేశ పుస్తకాలతో పాటు ఎలిమినేడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు అథారిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ సెక్రటరీ ప్రశాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎయిర్‌పోర్ట్ వైస్‌ప్రెసిడెంట్ సూర్యనాయక్, అడ్వైజర్ గంగాధర్, యోగేష్‌చౌహాన్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

మణికొండ, డిసెంబర్ 7 : ఆరోగ్యంపై అందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని మణికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కస్తూరి నరేందర్ సూచించారు. శ్రీరామ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, చరణ్ గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ కస్తూరి నరేందర్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. 500 మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జి.వి.ఎస్.రావు, డాక్టర్ శ్రీనివాస భోగా, డాక్టర్ ఉమాలశ్రీరామ్, డాక్టర్ శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్ మనోహర్, సెక్రటరీ ప్రవీణ్, కాంతారావు, బాపూజీ, సీతారామదాసు, కనకాల శివరాంరెడ్డి, భరత్, డాక్టర్ పి.అవినాశ్, శివరామకృష్ణ, డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులను సవరించుకోవాలి

షాబాద్, డిసెంబర్ 7: ఓటరు జాబితాలో మార్పులు ఉంటే సవరించుకోవాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల జాబితా ముసాయిదా ప్రచురించడం జరిగిందన్నారు. మండలంలోని 41 పంచాయతీల్లో ఓటరు జాబితాను ప్రచురించినట్లు తెలిపారు. ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకు తప్పుల సవరణ, చేర్పులకు అవకాశం ఉందన్నారు. మండలంలో 352 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 49,346 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 24,862, స్త్రీలు 24,483, ఇతరులు ఒకరు ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 17వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో
వ్యక్తి దుర్మరణం

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 7 : బైకు అదుపుతప్పి ఒక వ్యక్తి మృతిచెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండజిల్లా నాంపల్లికి చెందిన లక్ష్మయ్య(60) కూలీపని చేసుకుంటూ తుర్కయాంజాల్‌లో నివాసముంటున్నాడు. శనివారం ఉదయం తమ స్నేహితుడు కుమార్‌తో కలిసి మోటర్‌సైకిల్‌పై మంగల్‌పల్లి సమీపంలో ఓ పని నిమిత్తం వెళ్లి తిరిగి వెళ్తుండగా మంగల్‌పల్లి చర్చి సమీపంలో బైక్ అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టడంతో వెనకాల కూర్చున్న లక్ష్మయ్య కిందపడి తలకు బలంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

అన్నమాచార్య భావనా వాహినిలో
ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

మాదాపూర్, డిసెంబర్ 7: మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో పద్మశ్రీ పురస్కార గ్రహీత, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం భావనా వాహిని విద్యార్థులు కళాకారులతో కలిసి నృత్య ప్రదర్శన నిర్వహించారు. తొలుత విష్ణు సహస్రనామ, గురుస్తుతి చేశారు. శ్రీ భాస్కర డ్యాన్స్ అకాడమీ సంస్థ గురువు డి. సాత్విక శిష్యబృందంతో లక్ష్మీప్రణతి, హోష్ణ వి, శరణ్య, తను శ్రీ, ఆరాధ్య, జాహ్నవి, శరణ్య, మనస్విని, హసిని, అక్షిత, సహస్ర, ప్రజ్ఞ, ధరనిత, మోక్ష సంయుక్తంగా గణపతి తాళం, వారాహి, అల్లో నేరెల్లో, అష్టలక్ష్మీ గరుడ గమన, తిరు తిరు జవరాల, పాట్ డ్యాన్స్, మహ గణపతి, తెలుగు భాష విజయం, దశావతారం సంకీర్తనలకు నృత్య ప్రదర్శనలు చేసి భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ నందకుమార్, వ్యవస్థాపకురాలు,పురస్కార గ్రహీత, డాక్టర్ శోభరాజు కళాకారులకు జ్ఞాపికలను అందజేసి ప్రశంసించారు. వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న ఎంపీవో శ్రీనివాస్, విద్యార్థులు

నందిగామ, డిసెంబర్ 7: భవిత కేంద్రాలు దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తాయని నందిగామ ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. నందిగామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ మానవతా దృక్పథంలో దివ్యాంగులకు తోడ్పాటును అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, రత్నయ్య, ఉపాధ్యాయులు యమున, కవిత, విద్యార్థులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని
జయప్రదం చేయండి

మాడ్గుల, డిసెంబర్7: కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో జరిగే భారీ బైక్ ర్యాలీకి బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, బీజేపీ పార్టీ మాడ్గుల మండల అధ్యక్షుడు పెద్దయ్యయాదవ్ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

మియాపూర్, డిసెంబర్ 7 : వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఎం, పీసీసీ అధ్యక్షుడు, స్పీకర్ ప్రోద్బలంతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, మునుపెన్నడూ ఏ ప్రజాప్రతినిధీ ఇలా ఓ కులాన్ని దూషించిన దాఖలాలు లేవన్నారు. సీఎం అండ చూసుకునే ఎమ్మెల్యే శంకర్ రెచ్చిపోయి వెలమలపై నోరు పారేసుకున్నారన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అన్ని కులాలను సమానంగా చూస్తూ స్థలాలు ఇచ్చి ఆదరించారని తెలిపారు. ఏ ఉద్దేశంతో వెలమలను ఎమ్మెల్యే దూషించారో? సమాధానం చెప్పాలని మాజీ కార్పొరేటర్ ప్రశ్నించారు. ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పరికిచెరువు పరిసరాల్లో దోమల మందు పిచికారీ

మియాపూర్, డిసెంబరు 7 : ఆల్విన్‌కాలనీ డివిజన్ గురుగోవింద్ సింగ్ నగర్‌లోని పరికిచెరువు పరిసరాల్లో దోమల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఎంట మాలజీ సిబ్బందితో శనివారం ఆయన దోమల నివారణకు తిమేపాస్ కెమికల్‌ను డ్రోన్ సాయంతో పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చెరువు పరిసరాల్లో నివసించే ప్రజలు వ్యర్థాలను చెరువులో వేయవద్దని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

మణికొండ, డిసెంబర్ 7 : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కౌన్సిలర్ పద్మరావు అన్నారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.ఉపేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, అఖిల్ షైక్, ఆరిఫ్, మొహమ్మద్, సందీప్ రాజారెడ్డి, జస్వంత్, శేషు, విశ్వనాథ్, జగదీశ్, సుజాత, రూపా, విజయలక్ష్మి, రాధికా, లావణ్య, శ్యామల, స్వప్న, మహమూదునిసా బేగం, సబీరా బేగం పాల్గొన్నారు.

పార్కులో బాత్‌రూమ్‌లు నిర్మించాలి

అల్కాపూర్ మహాత్మాగాంధీ పార్కులో బాత్‌రూమ్‌లు నిర్మించాలని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ నవీన్‌కుమార్ కోరారు. శనివారం కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి సమస్య వివరించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ.. పార్కులో బాత్‌రూమ్‌లు కట్టడానికి 18 నెలల క్రితం తాను కౌన్సిల్‌లో ప్రతిపాదించగా మంజూరు చేశారన్నారు. ఇప్పటికైనా టెండర్ ప్రక్రియని పూర్తి చేసి నిర్మాణం చేయాలని కో